క్లుప్తంగా

బస్సు సౌకర్యం కల్పించాలి



మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా నుంచి చిల్లంచర్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని యాదవ సంఘం జిల్లా నాయకులు సూత్రపు రాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో మేనేజర్ శివకుమార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మేకల ప్రభు, సతీష్, శేఖర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక



నర్సింహులపేట: మండల కేంద్రంలోని హైస్కూల్‌కు చెందిన విద్యార్థినులు బి.సుజాత, ఎం.వైష్ణవి అండర్–14 విభాగంలో వాలీబాల్ క్రీడలకు రాష్ట్రస్థాయిలో ఎంపికైనట్లు పీడీ శంకర్‌నాయక్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపాడు. సంగారెడ్డి జిల్లాలో ఈనెల 16,17,18 తేదీల్లో జరిగే క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికై న బాలికలను కాంప్లెక్స్ హెచ్‌ఎం, ఎంఈఓ రామ్మోహన్‌రావు, ఉపాధ్యాయులు అభినందించారు.

బేస్‌బాల్ పోటీలకు..

కేసముద్రం: నిర్మల్‌లో ఈనెల 16నుంచి 18వరకు జరిగే రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు(అండర్–17) మండలంలోని కల్వల మోడల్ స్కూల్‌కి చెందిన విద్యార్థులు అజంత, పరమేష్, చరణ్ ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ నవీన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వీరన్న సన్నిధిలో పూజలు



కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీవీరభద్రస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, ఎంపీ పోరిక బలరాంనాయక్, విప్ జాటోత్ రాంచంద్రునాయక్ శుక్రవారం రాత్రి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు.

లక్ష తులసి అర్చన పూజలు



మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని రుక్మిణీ సత్యభామసమేత శ్రీ వేణుగోపాలస్వామివారి పవిత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో భక్తులు భక్తిశ్రద్ధలతో లక్ష తులసి అర్చన పూజను శోభాయమానంగా నిర్వహించారు. మాన్యశ్రీ డాక్టర్ భాగవతుల వంశీకృష్ణమాచార్యస్వామి పర్యవేక్షణలో అర్చకులు సత్యంగౌతం మహారాజ్‌జీ విశేషంగా సుదర్శన హోమం నిర్వహించారు.

గ్రూప్–4 ఉద్యోగానికి పలువురి ఎంపిక



నర్సింహులపేట: ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్–4 పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనబరిచి నర్సింహులపేట మండలం నుంచి ముగ్గురు ఉద్యోగానికి ఎంపికయ్యారు. నర్సింహులపేట గ్రామం నుంచి ఈరగాని రమ్య చంద్రిక గౌడ్, గుండమల్ల దయాకర్, ఎర్ర శ్రీరాం రెడ్డి నూతనంగా కొలువులు సాధించారు.
మరిపెడ రూరల్: మండలంలోని తానంచర్ల గ్రామానికి చెందిన మురారిశెట్టి ఎల్లయ్య, చిన్న ఉప్పమ్మ దంపతుల కుమార్తె మురారిశెట్టి రాజేశ్వరి గ్రూప్–4 ఉద్యోగం సాధించింది.

గుప్తనిధుల కోసం తవ్వకాలు



బయ్యారం: గుప్తనిధుల కోసం కాకతీయ రాజులు నిర్మించిన బయ్యారం పెద్దచెరువు కట్టపై ఉన్న కట్టమైసమ్మ విగ్రహం కింది భాగంలో జేసీబీతో తవ్వకాలు జరపడం సంచలనంగా మారింది. గురువారం రాత్రి సమయంలో జేసీబీ సహాయంతో కొందరు వ్యక్తులు చెరువు ఆయకట్టు రైతులు దైవంగా భావించే కట్టమైసమ్మ విగ్రహంను పక్కకు తీశారు. అనంతరం విగ్రహం కిందిభాగంలో తవ్వకాలు నిర్వహించి పూడ్చివేసినట్టుగా ఆనవాళ్లు కనపడుతున్నాయి.

భక్తిశ్రద్ధలతో కార్తీక పూజలు

జిల్లా వ్యాప్తంగా కార్తీకపౌర్ణమిని పురస్కరించుకొని శుక్రవారం భక్తులు కుటుంబ సమేతంగా శివాలయాలకు చేరుకొని శివాభిషేకం నిర్వహించారు. ఆలయ ధ్వజస్తంభం ఎదుట, బిల్వ, ఉసిరి చెట్ల మొదట్లో దీపాలు వెలిగించారు. ఉదయం 4 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శివనామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి.
– సాక్షి నెట్‌వర్క్



మానుకోటలో ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగిస్తున్న భక్తులు



గూడూరు: శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్న ఎంపీ బలరాంనాయక్



కేసముద్రం: రామమందిరంలో దీపాలను వెలిగిస్తున్న మహిళలు



గార్ల: శివాలయంలో..



కురవి: వీరభద్రుడి ఆలయంలో..



తొర్రూరు: పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



డోర్నకల్ శివాలయంలో..



గూడూరు: శివాలయంలో భక్తుల పూజలు



దంతాలపల్లి: పూజలు నిర్వహిస్తున్న తహసీల్దార్



మరిపెడ: శివాలయంలో ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ అర్బన్: హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని హమాలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న డిమాండ్ చేశాడు. జిల్లా కేంద్రంలో హమాలీ నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలు హమాలీలు మిల్లులు, వ్యవసాయ మార్కెట్‌లో, పత్తి మిల్లులో, కోల్డ్‌స్టోరేజ్‌లో హమాలీలుగా పనిచేస్తున్న శ్రమకు తగ్గ ఫలితం లేదన్నారు. హమాలీలు ప్రమాదశాత్తు మరణిస్తే, ప్రభుత్వం రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. ఈఎస్‌ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈనెల 16, 17న డోర్నకల్‌లో జరగనున్న సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

క్షయపై అవగాహన ఉండాలి

పెద్దవంగర: క్షయవ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని డాక్టర్ జ్వలిత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దవంగర ఆధ్వర్యంలో క్షయ వ్యాధిగ్రస్తులకు రూ.3వేల విలువ చేసే న్యూట్రిషన్ ఫుడ్‌ను తొర్రూరు ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ చేతుల మీదుగా ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో సిరి శ్రీనివాస్, రేణుక, రాపోలు శ్రీనివాస్, సతీష్, బొమ్మెర కవిత, ఆశలు, తదితరులు పాల్గొన్నారు.

రుణం కోసం దరఖాస్తుల ఆహ్వానం

బయ్యారం/గార్ల: పశుసంపద ఉన్న రైతులు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణం పొందేందుకు దరఖాస్తులు అందజేయాలని పశువైద్యాధికారులు ఇందిరా ప్రియదర్శిని, సురేష్‌కుమార్ కోరారు. శుక్రవారం వారు ఒక ప్రకటనను విడుదల చేశారు. గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, కోళ్లు వంటి పశుసంపద ఉన్న రైతులు బ్యాంకు ద్వారా రూ.1.60లక్షల వరకు 7శాతం వడ్డీతో రుణం పొందే అవకాశం ఉందన్నారు. ఆసక్తి ఉన్న రైతులు పశువైద్యశాలలో సంప్రదించాలని తెలిపారు.

రైతును రాజు చేయడమే లక్ష్యం

● ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



పర్వతగిరిలో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్: రైతును రాజు చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మండలంలోని ముడుపుగల్, అయోధ్య, అమనగల్, పర్వతగిరి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సన్నాలు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తుందన్నారు. ఆనాడు రైతులకు వైఎస్సార్ లక్ష రుణమాఫీ చేశారని, నేడు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదే అన్నారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకుని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో ఎవరైనా మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ శ్రీనివాసరావు, ఏఓ తిరుపతిరెడ్డి, ఏపీఎం తిలక్, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, సీసీ సుమలత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టకంటి రామిరెడ్డి, మాజీ సర్పంచ్ ఇస్లావత్ బాలాజీ, భూక్య అమర్ సింగ్, ధరంసోత్ నారాయణ్ సింగ్, శంతన్ రామరాజు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజలు



భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

మరిపెడ రూరల్: మండలంలోని బురికితండా గ్రామ పంచాయతీ పరిధిలోని పీర్యతండాలో బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ఠతను పురస్కరించుకొని ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ శుక్రవారం భూమి పూజ చేశారు. అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన డిసెంబర్ నెలలో గిరిజన పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు వాంకుడోత్ రవికుమార్ ఆధ్వర్యంలో చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ జారీర్ పార్టీ జాతీయ అధ్యక్షుడు జి.జయవాజ్, వీరన్ననాయక్, గిరిజన పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వీరన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రామసహాయం జయపాల్‌రెడ్డి, హబీబుద్దీన్ పాల్గొన్నారు.

సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

చిన్నగూడూరు: సమగ్ర కుటుంబ సర్వేను ఎన్యుమరేటర్లు సమర్థవంతంగా చేపట్టాలని జెడ్పీ సీఈఓ పురుషోత్తం సూచించారు. శుక్రవారం మండలంలోని విస్సంపల్లి గ్రామంలో చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు. ఆయన వెంట మండల ఎంపీడీఓ రామారావు, ఎన్యుమరేటర్ నాగరాజు తదితరులు ఉన్నారు.
మహబూబాబాద్ అర్బన్: సర్వేను వేగవంతంగా చేయాలని తహసీల్దార్ భగవన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నిర్వహిస్తున్న కులగణన సర్వేను తహసీల్దార్ పరిశీలించారు.



చిన్నగూడూరు: విస్సంపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ పురుషోత్తం

మోదీ నాయకత్వంలో దేశం ముందుకు

పెద్దవంగర: ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని మండల సంస్థాగత ఎన్నికల ఇన్‌చార్జ్ కోటేశ్వర్ రావు, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ శ్రీమాన్ అన్నారు. బీజేపీ సంస్థాగత పర్వం–కార్యశాల కార్యక్రమాన్ని శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వికసిత్ భారత్ లక్ష్యంగా తీర్చిదిద్దేందుకు ప్రధాని కృషి చేస్తున్నారని తెలిపారు. బూత్ కమిటీ అధ్యక్షుల ఎన్నిక త్వరతగతిన పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో పల్లె కుమార్, రహీం, నారాయణ, రమేశ్, భాస్కర్, కుమార్, ఆనంద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కోటేశ్వర్‌రావు

రూ.11వేల విరాళం

కేసముద్రం: మండలంలోని తావుర్యాతండాజీపీ శివారు చంద్రుతండా, దుబ్బతండా పరిధిలో గల దుర్గమ్మ ఆలయానికి హార్టికల్చర్ అధికారి వాంకుడోతు రమేశ్ రూ.11వేలను విరాళంగా ఇచ్చినట్లు సొసైటీ డైరెక్టర్ రాంజీనాయక్ శుక్రవారం తెలిపారు.

బిర్సాముండాను ఆదర్శంగా తీసుకోవాలి

గిరిజన ఆదివాసీ స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సాముండా జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. గిరిజన సంఘాలను ఏకం చేసి బ్రిటీష్‌కు వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధ చేశాడన్నారు. బిర్సాముండా ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. – సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ అర్బన్: నివాళులర్పిస్తున్న నాయకులు కిషన్‌నాయక్, తదితరులు



మహబూబాబాద్ రూరల్: బిర్సాముండా చిత్రపటానికి పూలమాల వేస్తున్న హెచ్‌ఎం, పీడీ



మహబూబాబాద్ రూరల్: నివాళులర్పిస్తున్న నాయకులు



డోర్నకల్: బూరుగుపాడులో..



తొర్రూరు: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

సంక్షిప్త సమాచారం

కేసు నమోదు

బయ్యారం: మండలంలోని కంబాలపల్లికి చెందిన కుక్కమూడి సురేష్ ఆత్మహత్యపై మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శుక్రవారం బయ్యారం పోలీసులు కేసు నమోదు చేశారు. గంధంపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న సురేష్‌పై ఇంటి ప్లాటు విషయంలో గంధంపల్లి–కొత్తపేటకు చెందిన ఉపేందర్, రమేశ్, పుల్లయ్య కలిసి భయభ్రాంతులకు గురిచేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపాడు.

బైక్‌ను ఢీకొట్టిన ట్రాక్టర్

కురవి: రిపోర్టర్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తిని ట్రాక్టర్‌తో ఢీకొట్టి హత్యాయత్నం చేసిన సంఘటన సీరోలు మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. సీరోలు గ్రామానికి చెందిన గంగారపు సుధాకర్ అనే వ్యక్తి రిపోర్టర్‌గా పనిచేస్తున్నాడు. సుధాకర్ తన పొలం వద్దకు బైక్‌పై వెళ్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన పత్తి అంతయ్య ట్రాక్టర్‌తో ఎదురుగా బైక్‌ను ఢీకొట్టాడు. దీంతో సుధాకర్ ఎస్సారెస్పీ కాల్వలో పడిపోయాడు. స్థానికులు మహబూబాబాద్ జనరల్ ఆస్పత్రికి తరలించారు. తనను చంపడానికి ప్రయత్నించాడని బాధితుడు తెలిపాడు. ఇద్దరి మధ్య గతంలో భూ పంచాయతీ ఉన్నట్లు తెలిసింది.

గురునానక్ జయంతి

మరిపెడ/మరిపెడ రూరల్: మరిపెడ మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగా గృహం ఎదుట గురునానక్ జయంతి ఉత్సవాలను సోమ్లతండాకు చెందిన శహీద్ భగత్ సింగ్ సేవాసంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురునానక్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ వేడుకల్లో భూక్య సూర్యసింగ్, గులాబిసింగ్, వినోద్, హర్ఫన్ సింగ్, భూక్య దేవేందర్ పాల్గొన్నారు.

నేడు సీతంపేటకు హుస్సేన్‌నాయక్

గార్ల: జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ శనివారం మండలంలోని సీతంపేటకు రానున్నారు. సీతంపేటకు చెందిన గుమ్మడి మహేష్ హత్యపై న్యాయం చేయాలని మహేష్ కుటుంబసభ్యులు, బీజేపీ నాయకులు శుక్రవారం గూడూరులో హుస్సేన్‌నాయక్‌ను కలిసి విన్నవించుకున్నారు. ఈ క్రమంలో మహేష్ హత్య పూర్వపరాలను తెలుసుకునేందుకు గ్రామానికి వస్తానని హుస్సేన్‌నాయక్ హామీ ఇచ్చారని మహేష్ కుటుంబ సభ్యులు తెలిపారు.

కొండచిలువ హతం

దంతాలపల్లి: మండలం తూర్పుతండాలో శుక్రవారం రైతుల పొలాల్లోకి వచ్చిన కొండచిలువను చూసి భయంతో చంపేశారు.

విద్యుత్ ఉద్యోగి మృతి

గూడూరు: గుండె నొప్పితో ఓ విద్యుత్ ఉద్యోగి గురువారం రాత్రి మృతి చెందాడు. మండల కేంద్రంలోని యాదవనగర్‌కు చెందిన యార రాజు (44) జిల్లా కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. రాత్రి 11 గంటల ప్రాంతంలో గుండె నొప్పిగా ఉందంటే వెంటనే కుటుంబ సభ్యులు నర్సంపేట ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. శుక్రవారం పలువురు సంతాపం తెలిపారు.

అరుణాచల శివ దర్శనం

మహబూబాబాద్ అర్బన్: కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని అరుణాచలంలో శివ దర్శనము ఈనెల 28న కల్పిస్తున్నట్లు అరుణాచల సేవా ట్రస్ట్ నాగమల్ల నరేష్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. భక్తుల కోరిక మేరకు ప్రతి సంవత్సరం అరుణాచలంలో ఉన్న శివదర్శనం చేస్తామని, అతి తక్కువ ఖర్చుతో వివిధ దైవ దర్శనలకు భక్తులను తీసుకెళ్తామని, ఆసక్తిగల భక్తులు 97009 41688 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ముగిసిన జైనుల పూజలు

డోర్నకల్: స్థానిక ఆదినాథ్ భగవాన్ ఆలయంలో వారంరోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక పూజలు ముగిశాయి. సిద్ధచక్ర మహా మండల విదాన్ డోర్నకల్ జైన్ సమాజ్ ఆధ్వర్యంలో జైనులు నిర్వహిస్తున్న పూజలు శుక్రవారం ముగిశాయి.

వివాహిత అదృశ్యం.. కేసు నమోదు



నెల్లికుదురు: ఓ వివాహిత గొడవ పెట్టుకొని ఇంట్లో నుంచి వెళ్లిపోయిన సంఘటన మండలంలోని దుర్గాభవాణి తండా శివారు భగ్న తండాలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. భగ్నతండాకు చెందిన భూక్య అనూష అత్తగారింట్లో గొడవ పెట్టుకుని ఎవ్వరికి చెప్పకుండా ఉదయం 6గంటలకు వెళ్లి పోయిందన్నారు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువులు ఇళ్లలో వెతికినా ఆమె ఆచూకీ దొరకలేదని, తండ్రి అజ్మీర వెంకన్న ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఫోన్ పే చేశానని నమ్మించి.. ఉడాయింపు

కేసముద్రం: ఓ చిరువ్యాపారికి చెల్లించాల్సిన రూ.3,900లను, ఫోన్ పే ద్వారా చెల్లించానంటూ ఓ గుర్తు తెలియని వ్యక్తి నమ్మించి ఉడాయించిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన శ్రీవెంకటేశ్వర టైర్ల షాపు యజమాని సుందర్ వెంకన్న వద్దకు గురువారం సాయంత్రం ఓ గుర్తుతెలియని వ్యక్తి వచ్చి, తన ద్విచక్రవాహనానికి రెండు కొత్త టైర్లు కావాలని, అదే విధంగా ఫిట్టింగ్ చేయాలని అడిగాడు. దీంతో మొత్తంగా రూ.3,900 ఖర్చు అవుతుందని సుందర్ తెలిపాడు. ఈ క్రమంలో సదరు వ్యక్తి క్యూర్ కోడ్‌కు స్కాన్ చేసినట్లుగా నటించి, రూ.3,800 కొట్టానని తెలిపాడు. తనకు ఇంకా రూ.100 రావాల్సి ఉందని వ్యాపారి అతడితో వాదించాడు. మాటల్లో పెట్టి, అక్కడి నుంచి ఉడాయించాడు. అనుమానం వచ్చిన వ్యాపారి ఖాతాను చెక్ చేసుకోగా డబ్బులు జమ కాకపోవడంతో ఒక్కసారిగా అవాక్కయ్యాడు.